# విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట

## (Justification by Faith)

**పాఠ్యోద్దేశం** : "క్రీస్తునందు" ఉన్నవారికి సమాధానం, అనుకూలమైన స్వకీయ స్వరూప చిత్రం అనుగ్రహించే ఉద్దేశంతో దేవుడు నీతి దానమును అనుగ్రహిస్తాడని చూపుట.

## ఉపోద్ఘాతం

*యేసు మరల బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను. అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను భూమి వణకెను బండలు బద్దలాయెను. మత్తయి 27:50,51*

యెరూషలేము దేవాలయంలో పరిశుద్ధ, అతిపరిశుద్ధ స్థలాలకు మధ్య తెర వ్రేలాడి ఉండేది. ఆ తెర వెనుకకు వెళ్ల అనుమతింపబడిన ఏకైక వ్యక్తి లేవీగోత్రపు ప్రధాన యాజకుడు అతడు సంవత్సరానికి ఒక్కమారే ఆ తెర లోపలికి ప్రవేశిస్తాడు (హెబ్రీ. 9:1-10). యేసు తనను తాను పాప పరిహారార్థబలిగా అప్పగించుకుని రెండవ నిబంధనను స్థాపించే నిమిత్తము మొదటి నిబంధనను తొలగించెను (హెబ్రీ. 10:9). క్రైస్తవుల కోసం చినిగిన తెర యొక్క ఫలితాన్ని హెబ్రీ గ్రంథకర్త చాలా స్పష్టంగా ప్రకటించాడు.

*సహోదరులారా, యేసు మనకొరకు ప్రతిష్ఠించిన మార్గమున, అనగా నూతనమైనదియు, జీవము గలదియు, ఆయన శరీరము అను తెరద్వారా యేర్పరచబడినదియునైన మార్గమున, ఆయన రక్తము వలన పరిశుద్ధస్థలమునందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది గనుకను, దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు గనుకను, మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములుగల వారమునై యుండి, విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము. హెబ్రీ. 10:19-22*

## పాఠము

దేవుని సముఖంలో కరుణాపీఠంపై మనం నివసించుచున్నందున విశ్వాసము వలనైన నీతిని పరిశుద్ధులముగా నేడు అనుభవిస్తున్నాము. ఈ సిద్ధాంతమును ఈ క్రింది లేఖనములలో పరిగణించండి:

*ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను. 2 కొరింథీ. 5:21*

*ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను. రోమా 4:24*

*మరియు అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను, అయినను పాపము మరణమును ఆధారము చేసికొని యేలాగు ఏలెనో, ఆలాగే నిత్యజీవము కలుగుటకై, నీతిద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలునిమిత్తము పాప మెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను. రోమా. 5:20, 21*

"క్రీస్తునందలి" దేవుని రాజ్యపౌరుల జీవితాల్ని ఏలు కృపలలో దేవుని నీతి ఒక కృప. వాస్తవానికి క్రీస్తునందున్న దేవుని సంఘముపై ఆత్మ సంబంధమైన ఇతర ఆశీర్వా దాలన్నీ ఈ ఒక్క ఆశీర్వాదం ద్వారా ప్రవహిస్తాయి (ఎఫెసీ. 1:3; 1 థెస్స. 2:14). నీతిని దేవుడు కనుగొనకపోతే **ఆయన ఉగ్రత** బయలుపడుతుంది. ఏ ఒక్కడును తన యొక్క స్వంత క్రియల్ని ఆధారంచేసుకొని నీతిమంతుడు కాలేనందున, కృపా సంపూర్ణ తను పొందునట్లు దేవునియొక్క **నీతియనే దానా**న్ని మనం అంగీకరించాలని పౌలు చెప్పినదాంతో క్రైస్తవులు సంతోషంగా సమ్మతిస్తారు (రోమా. 3:10,28; 5:17). ఆయన ఫిలిప్పీ క్రైస్తవులతో క్రింది విధముగా చెప్పాడు.

*క్రీస్తును సంపాదించుకొని, ధర్మశాస్త్రమూలమైన నా నీతిని గాక, క్రీస్తునందలి విశ్వాసము వలననైన నీతి అనగా విశ్వాసమునుబట్టి దేవుడు అనుగ్రహించు నీతిగలవాడనై ఆయన యందు అగపడు నిమిత్తమును. ఫిలిప్పీ. 3:9*

మానవుల్ని సృష్టించటంలో దేవుని ఉద్దేశాన్ని దేవుడు నెరవేర్చు కోవటానికి దేవుని నీతి అనే వరం తప్పనిసరిగా అవసరమై వుంది. నాలుగు కారణాల్ని ఆలోచించుదాం. మొదటిదేమంటే, దేవుని కుమారులుగ ఉండటానికి దేవుడు మనల్ని సృష్టించాడు. కానీ, సాతాను ఆదాము, హవ్వలపై దాడిచేసినందున దేవుని కుమారులుగా ఉండ వలసిన అనేకుల మీద దేవుని ఉగ్రత వచ్చింది.

*ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్త మాయెను. రోమా. 5:12*

*ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయ బడిరో, ఆలాగే ఒకని విధేయతవలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు. రోమా. 5:19*

పాపియైన మానవుని స్థాయికి దేవుడు తన యొక్క ప్రమాణ స్థాయిని తగ్గించు కోలేడు మానవుడు దేవుని కృపావరము లేకుండా నీతిమంతుడు కాలేడు (కీర్త. 145:17). మానవుడు పాపం చేసినప్పుడు మానవుని పట్ల దేవుడు ఉగ్రుడయ్యాడు. మానవుడు దేవునిపట్ల విరోధి ఆయెను (రోమా. 8:7). **దేవుని నీతియనే కృపావరం** క్రీస్తునందు క్రైస్తవులకు సమాధానం అనుగ్రహిస్తుంది.

*కాబట్టి, విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము. రోమా.5:1*

దేవుని నీతి అనే కృపావరం అవసరం అవటానికి రెండో కారణం క్రీస్తునందు దేవుని దత్తపుత్రులు నూతన జన్మ అనే ప్రక్రియ ద్వారా మరణములో నుండి జీవము లోనికి దాటారు (యోహాను

5:24). దయచేసి, మొదటి భాగం, మూడవ పాఠంలో జీవము అనే మాటనీ, రెండవ భాగం, మొదటి పాఠంలో మరణము అనే మాటనీ తిరిగి జ్ఞాపకం చేసికొందాం. కొలొస్స పట్టణములోని పరిశుద్ధులు మరణములో నుండి జీవములోనికి దాటి ఉన్నను, వారింకను కలిగి ఉండిన మరణ నియమాలు అంటే కోపం, ఆగ్రహం, దుష్టత్వం, నోట బూతులు వీటినన్నిటినీ విసర్జించాలని పౌలు వారిని హెచ్చరించాడు (కొలొస్స. 3:8). క్రీస్తునందున్నవారు జీవము కలిగి ఉన్నారు. అయితే అది వరముగా ఈయబడిన జీవమే (రోమా. 5:18). మరణ లక్షణాలన్నింటినీ మనం విసర్జించనంత వరకు ప్రతిదాన్ని క్రమమైన పద్ధతిలో చేయ సమర్థులం కాజాలము. ప్రజలందరితో సంపూర్ణ న్యాయముతో వ్యవహరించలేము. ఉదాహరణకు, సమస్త కోపాన్ని విసర్జించామని మనలో ఎంత మందిమి చెప్పగలం? ఎవరూ చెప్పలేని పక్ష మందు నిజంగా జీవమందు ఏలటానికి మనకు దేవుని నీతియనే వరము అవసర మౌతుంది. విశ్వాసమూలమైన నీతి క్రైస్తవుల శీలం మరియు అజ్ఞానం అనే బలహీనతల వల్లనైన "అసంపూర్ణ" ప్రవర్తనకు అనుమతి ఇస్తుంది. అలాగే, బలహీన శీలము ద్వారా వ్యక్తమయ్యే ప్రవర్తనకు అనుమతి ఇచ్చుచున్నది. ఇది మోసం చేయటంలా అగుపిస్తే ఈ ఉపదేశం కొరకైన వెల సిలువలో యేసు అర్పించిన ప్రాణమని మనం గుర్తించుకోవలసి వుంది.

*మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకనిద్వారానే యేలినయెడల కృపాబాహుళ్య ముసు నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరినిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు.* *రోమా. 5:17*

మూడవదిగా, క్రీస్తు శరీరములో మనం మన సహోదరులతో **ఆత్మ కలిగించు ఐక్యమును** కొనసాగించటానికి దేవుని నీతి అనే వరం అవసరమవుతుంది (ఎఫెసీ.4:1 3). సంఘ సభ్యులుగా కొన్ని సంగతుల విషయంలో అభిప్రాయభేదాలు కలిగిఉండియూ మనం సన్నిహితసంబంధం కలిగిఉండగలం. అయితే తులనాత్మక(విడనాడబడిన) సిద్ధాంతం ప్రకారం ఇది లోకం అనే యుగంలో జీవించే వారికి అసాధ్యం మానసిక విజ్ఞానం శాస్త్రజ్ఞుల సిద్ధాంతం ప్రకారం లోకంలో ఒకే విధమైన వైఖరులుగల వారంతా సన్నిహిత సంబంధం కలిగి ఉంటారు అయితే, వారి వైఖరులు వ్యతిరేకమైనప్పుడు వారి మధ్యగల సంబంధం బలహీనమౌతుంది.

తులనాత్మక సిద్ధాంతం ప్రకారం, రోమా పత్రిక 14వ అధ్యాయంలో బలవంతులు-బలహీనులు అనువారి కొరకైన పరిశుద్ధాత్ముని సందేశం అసంభవం అనిపిస్తుంది. ఈ సిద్ధాంతం పరిశోధింపబడి, లోకము అనే యుగంలో ఉన్న వారి విషయంలో సాధారణంగా యదార్థమని ఋజువు చేయబడింది. అయితే, క్రీస్తునందున్న మన విషయంలో ఇది యదార్థం కాదు. ఎందుకంటే, అబ్రాహాము వలె మనం విశ్వాసం ద్వారా జీవించి. దేవుని ద్వారా నీతిమంతులముగా తీర్చబడ్డాము (రోమా. 4:19-25). దేవుడు మనల్ని ఎలా చూస్తున్నాడో, అదే రీతిగా మనం మన సహోదరులను చూస్తాము. మన విశ్వాసాన్ని బట్టి దేవుడు మనల్ని నీతిమంతులుగా ఎంచినందున మనం కూడా ఒకరి ఎదుట ఒకరం నీతిమంతులం. కాబట్టి మనం భిన్నమైన వైఖరుల్ని కలిగి ఉండియూ సన్నిహితమైన సహవాసాన్ని కొనసాగించగలం. ఈ క్రింది లేఖనాన్ని దాని సందర్భానుసారంగా అవగాహన చేసుకొంటే దేవుని నీతికి సంబంధించిన విశ్వాస నియమము యొక్క విలువ మనకు బాగా గ్రహింపు అవుతుంది.

*అనుమానించువాడు తినినయెడల విశ్వాసము లేకుండ తినును, గనుక దోషియని తీర్పునొందును. విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము.* *రోమా. 14:23*

బలవంతుడైన సహోదరుడు భుజించిన దాన్ని బలహీనుడైన సహోదరుడు భుజిస్తే పాపం చేసిన వాడౌతాడు. మాంసం భుజించటంలో తప్పేమి లేదు. కానీ, బలహీనుడైన సహోదరుని విశ్వాసం మాంసాన్ని ఆహారపదార్థంగా తీసుకోటానికి అనుమతినియ్య నపుడు అతడు పాపం చేసినవాడవుతాడు. అతడు విశ్వాసంద్వారా నడుచుకొనునంత కాలం విశ్వాస నియమం ప్రకారం అతని బలహీనమైన మనస్సాక్షి అతని మీద దోషా రోపణ చేయదు (రోమా.1:17). బలహీనుడైన సహోదరుని సంఘం నీతిమంతుడిగానే చూడాలి. ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకోటానికి ఈ దృక్పథం సంఘాన్ని అనుమతిస్తుంది. (ఎఫెసీ. 4:1). ఈ విషయంలో తులనాత్మక సిద్ధాంతము తిరస్కరించ బడి వారి వైఖరుల మధ్య వ్యత్యాసములున్నను, సన్నిహిత సంబంధం నిర్వహించ బడుతుంది.

దేవుని దత్తపుత్రులకు దేవుడు తన యొక్క నీతిని బహుమానంగా ఇవ్వటానికి నాలుగవ కారణమేమంటే మనం "అనుకూలమైన స్వకీయ భావన"ను (positive self image) కొనసాగించ టానికి సహాయం చేయటమే. క్రియానియమం క్రింద ఉండిన మానవుడు "అయ్యో! నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును?" అని వాపోయాడు. మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు కలుగును గాక! (రోమా. 7:24, 25). కాబట్టి, యిప్పుడు క్రీస్తుయేసు నందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు అని పౌలు రోమా పట్టణం లోని క్రైస్తవులకు చెప్పాడు (రోమా. 8:1). "...అతిశయకారణ మెక్కడ? అది కొట్టివేయ బడెను. ఎట్టి న్యాయమును బట్టి అది కొట్టివేయబడెను? క్రియా న్యాయమును బట్టియా? కాదు, విశ్వాసన్యాయమును బట్టియే" అని మనం అడగవచ్చు (రోమా. 3:27). ఆలాగుననే గలతీ. 2:20,21; 3:21-26 చూడండి. లోకం మనల్ని వేషధారులని చెప్పవచ్చు. అయినను, ఈ క్రింది లేఖనం ప్రకారం విశ్వాసులైన క్రైస్తవులు స్వరూపం అంగీకారయోగ్యమే.

*దేవునిచేత ఏర్పరచబడిన వారి మీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చు వాడు దేవుడే శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే అంతేకాదు, మృతులలో నుండి లేచినవాడును*

*దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము కూడ చేయువాడును ఆయనే.*

*రోమా. 8:33, 34*

దేవుని నీతి అనే వరం దేవునితో మనకు సమాధానం అనుగ్రహించి, క్రీస్తునందు ఆత్మసంబంధమైన వాతావరణాన్ని దేవుడు మనకోసం సృష్టించటానికి వీలు కల్పిస్తుంది.. మరణం నుండి జీవానికి మన యొక్క వ్యక్తిత్వాల్ని మార్చుకొంటూనే మనం మరణంలో నుండి జీవంలోనికి దాటినవారం నీతిమంతులుగా తీర్చబడినవారం.

సహోదరులందరినీ ప్రేమిస్తున్నందున మరణంలో నుండి జీవంలోనికి దాటి నామని మనమెరుగుదుము (1 యోహాను 3:14). మనయొక్క క్రియల్నిబట్టి కలిగిన మన నీతిని గూర్చి దేవుని ఎదుట మనం అతిశయించం. అలాగే, మనయొక్క బల హీనత, అజ్ఞానము అనే వాటిని బట్టి దోషారోపణతో కృంగిపోము. మనం నీతినిజరిగిస్తూ సంపూర్ణమైన ఈ కృపావరాన్ని స్వీకరిస్తాము. నూటికి నూరుపాళ్లు యేసు నీతిమంతుడై యున్న ప్రకారం మనం కూడా అంతే నీతిమంతులం (1 యోహాను 3:7). వ్యత్యాస మేమంటే, ప్రతి దానిని యేసు న్యాయంగా చేసినందున నీతిమంతుడు అయ్యాడు. మనం క్రీస్తునందున్న దేవుని కరుణాపీఠంపై విశ్వాసంద్వారా నడుచుచున్నందున **నీతిమంతులం** అని ఎంచబడ్డాం.

యేసుక్రీస్తు ఎంతటి నీతిమంతుడో మనం కూడా అంతటి నీతిమంతులమై దేవుని సింహాసనం ఎదుట నిలుచునట్లు చేస్తున్న ఈ విశ్వాసనియమమేమి? **మనం నీతిమంతులుగా తీర్చబడటానికి యేసు లేపబడెను** అనే లేఖనం యొక్క భావమేమి? అపొస్తలుడైన పౌలు రోమా పత్రికలో, ముఖ్యంగా మూడవ అధ్యాయంనుండి ఐదవ అధ్యాయం వరకూ ఈ ప్రశ్నలకి చాలా స్పష్టమైన జవాబులను పరిశుద్ధాత్మ ప్రేరేపణ ద్వారా ఇస్తున్నాడు. విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడు ఈ విధానాన్ని అర్థం చేసుకోవాలంటే, మూడు విషయాల ఉనికిని మనం అర్థం చేసుకోవలసిఉంది. అవే వంటే, యేసు యొక్క రక్తం మరియు యాజకత్వం, ఒక క్రైస్తవుని యొక్క విశ్వాసము, యేసు రక్తమునందున్న క్రైస్తవుని విశ్వాసము వల్ల నిత్యమూ ఉగ్రత నుండి మళ్లు కొనుచున్న దేవుడు. దయచేసి, ఈ మూడింటినీ అర్థంచేసుకోటానికి ఈక్రింది లేఖన్నాన్ని చదవండి.

*ఇట్లుండగా, ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతిబయలుపడుచున్నది దానికి ధర్మ శాస్త్రమును ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు. అది యేసుక్రీస్తునందలి విశ్వాస మూలమైనదై, నమ్మువారందరికి కలుగు దేవుని నీతియైయున్నది. ఏ భేదమును లేదు అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసముద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటికాలమందు తన నీతిని కనబరచునిమిత్తము, తాను నీతిమంతు డును యేసునందు విశ్వాసముగలవానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను.*

*రోమా. 3:21-26*

ఒక క్రైస్తవుని యొక్క విశ్వాసాన్ని దేవుడు దృష్టించే విధానమే ఈ లేఖనాల్లో వర్ణింపబడిన కార్యము. దేవుని ఉపదేశములను వినుటవల్ల క్రైస్తవునికి కలిగిన విశ్వాసమునుబట్టి ఉగ్రతను కనుబరచక దేవుడు శాంతించుచున్నాడు. పాపాలకు **ప్రాయశ్చిత్తంగా** ఉండటానికే దేవుడు బాహాటంగా సిలువకు అప్పగించిన యేసునుగూర్చి అతడు నేర్చుకొన్నాడు. విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును అదృశ్యమైనవి ఉన్నవనుటకు ఋజువునై ఉన్నదని జ్ఞాపకము చేసికోండి (హెబ్రీ. 11:1). సిలువను గూర్చి వినిన వర్తమానమందు క్రైస్తవు డుంచిన విశ్వాసాన్నిబట్టి యేసు రక్తము నిరీక్షింపబడు వాటి నిజస్వరూపాన్ని కలిగి ఉంటుంది. యేసు రక్తము నందున్న క్రైస్తవుని విశ్వాసమును బట్టి నీతిమంతులుగా తీర్చువాడైన దేవునిచే క్రైస్తవుడు నీతిమంతుడుగా తీర్చబడ్డాడు. ఇది ఒకేమారు సంభవించేది కాదు. కానీ క్రైస్తవుడు "ఎల్లప్పుడు నీతిమంతునిగా తీర్చబడుచునే" ఉంటాడు.

మనం నీతిమంతులముగా తీర్చబడటానికై యేసు మనకోసం లేపబడ్డాడు (రోమా. 4:25). యేసునందు విశ్వాసంగల వానిని నీతిమంతునిగా తీర్చువాడును, నీతి మంతుడు నైన దేవునికి తన యొక్క స్వంత రక్తాన్ని అర్పించుకోటానికి ఈ పై లేఖన దృశ్యం యేసును **ప్రధానయాజకుని** స్థానమందు చూపిస్తుంది (హెబ్రీ 8:13 చూడండి). "హిలాస్టేరియన్" అనే గ్రీకుపదం రోమా 3:25లో కరుణా ధారమనియు, హెబ్రీ. 9:5లో కరుణాపీఠమనియు తర్జుమా చేయబడిదని దయతో గమనించండి. యేసు సిలువలో మరణించినప్పుడు తెర చినిగింది. ఆ తెరవెనుక ఉండేదే కరుణాపీఠం. దేవుని సింహాసనం వద్దకు క్రైస్తవులు ధైర్యంగా వెళ్లగలరు. అయితే, మనమింకనూ "ఆదామునందు" ఉన్నందున దేవుడు కరుణించునట్లు లేదా శాంతించునట్లు సమాధాన బలి అవసరమైంది. భౌతిక శరీరంలో మనం మంచిచెడ్డల జ్ఞానాన్ని కలిగి ఉన్నాము. మనల్ని పాప, మరణ సమస్యల్లో పడవేసింది యిదే. కాబట్టి, మనం రెండవ మారు జన్మించిన పిమ్మట కూడ అది నిశ్చయంగా మనకు సమస్య కలిగిస్తూనే ఉంటుంది. కాలంలో మనం **కరుణాపీఠం**పై మన జీవితాల్ని గడుప వలసినవారము. దేవుడు మనల్ని నీతిమంతులుగా తీర్చుతాడు. దేవుని కృపావరం కోసం ఆయనకు స్తోత్రాలు! "ఆలాగే నిత్య జీవము కలుగుటకై, నీతి ద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలును" (రోమా. 5:21).

విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అనేబోధ క్రైస్తవ యుగంతోనే ఆరంభమయిన **క్రొత్త ఉపదేశంకాదు.** హేబేలు, అబ్రాహాము, దావీదు మొదలగు వారి కోసం ఆ ఉపదేశం పనిచేసింది (హెబ్రీ. 11:4; ఆది. 15:6; రోమా 4:6 చూడండి). అయినప్పటికీ, ఇప్పుడు అర్పింపబడ్డ

బల్యర్పణ నాణ్యం సంపూర్ణమైంది. కాబట్టి, మనం ధైర్యంగా దేవుని కృపాసనంనొద్దకు చేరగలం (హెబ్రీ. 10:5-10). విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అనే యీ ఉపదేశం, మరియు పరిశుద్ధపరచ బడుట అనే ఉపదేశాల కలయిక, క్రైస్తవునికి బహుమానంగా ఈయబడ్డ జీవాన్ని ఎట్లు ఇస్తుందో మన తదుపరి పాఠంలో నేర్చుకొందాం.

## చర్చ కోసం ప్రశ్నలు

1. విశ్వాసియైన క్రైస్తవుని కోసం చినిగిన తెరయొక్క విలువ ఏది?
2. ఏ కృప ద్వారా "క్రీస్తునందు" ఉన్న మన అందరి మీదా మిగిలిన కృపలన్నీ ప్రవహిస్తాయి?
3. దేవునికీ క్రైస్తవునికీ మధ్య అవసరమైన ఏ స్థితిని నీతియనే వరం కొనసాగిస్తుంది?
4. మరణంలో నుండి జీవంలోకి దాటిపోయినా క్రైస్తవుల్లో "అసంపూర్ణ" ప్రవర్తనకు మనమెందుకు సాక్షులమవుతున్నాం?
5. అన్యాయ ప్రవర్తనకు సంబంధించి నీతిమంతులుగా తీర్చుబడుటలోని విలువ ఏది?
6. మనో విజ్ఞానశాస్త్రజ్ఞుల ప్రకారం తులనాత్మక సిద్ధాంతం ఏది?
7. తులనాత్మక సిద్ధాంతం క్రైస్తవులకు ఎందుకు వర్తించదు?
8. రోమా 8:1లో బయలు పరచబడిన "ఏ శిక్షావిధియు లేని" వాతావరణం క్రైస్తవుడు తన "అనుకూలమైన స్వకీయ స్వరూపం కొనసాగించటానికి సహాయం చేస్తుంది. ఏ ఉపదేశము దీన్ని సాధ్యం చేస్తుంది?
9. దేవుని నీతి అనే వరం క్రైస్తవులకు అవసరం అని చూపించటానికి ఈ పాఠంలో తెలుపబడిన నాలుగు కారణాలు వరుసగా వ్రాయండి?
10. రోమా 4:25లో, "మనము నీతిమంతులముగా తీర్చబడుటకై యేసు లేపబడెను" అని అపొస్తలుడైన పౌలు చెప్పటంలో తన భావం ఏమైవుంది?
11. రోమా 3:21-26 చదివి, నీతిమంతులుగా తీర్చటానికి దేవుడు, క్రీస్తు మరియు క్రైస్తవులు చేసే పనుల్ని వర్ణించండి.
12. మానవులకోసమైన దేవుని సంకల్పంలో "విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట" అనే నియమం పనిచేయటాన్ని తెలుపుటకు, బైబిలు చరిత్ర ఎంత వెనుకకు వెళుతుంది?